JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | ఆదివారం 28-12-2025
Medchal - Malkajgiri | Sunday 28-12-2025
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 212
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 212 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




2 లో

## వైకుంఠ ఏకాదశికి టిటిడి స్థానిక ఆలయాలు ముస్తాబు

**తిరుపతి, డిసెంబరు 27 :**
డిసెంబరు 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి స్థానిక ఆలయాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేట్టారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించనున్నారు. తిరుపతి స్థానిక ఆలయాల్లో పుష్పాలంకరణలకు 10 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, 1 లక్ష కట్ ఫ్లవర్స్ ఉపయోగించనున్నారు.

**శ్రీ గోవిందరాజవారి ఆలయంలో...**
తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా వేకువజామున 12.05 నుండి 1.35 గంటవరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 1.35 నుండి రాత్రి 8.45 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు.

**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో...**
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 2 నుండి 3 గంటల వరకు తిరుప్పావై, ధనుర్మాస కైంకర్యాలు జరుగనున్నాయి. ఉదయం 3 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు అమ్మవారికి ఆస్థానం నిర్వహిస్తారు.

## అంతా తానై.. అన్నింటా తానై...



**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తనకు ఎదురు లేకుండా చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఆయనకు పోటీగా కాంగ్రెస్ లో మరొక నేత కనిపించడం లేదు. ఆ ప్రయత్నంలోనూ ఎవరూ లేరు. అందుకే తరచూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదేళ్ల పాటు ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు.**

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 27:**
పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల విషయంలోనూ రేవంత్ రెడ్డి తన మాట చెల్లుబాటు చేసుకునేలా వ్యవహరిస్తున్నారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏ నియామకం జరిగినప్పటికీ అందుకు రేవంత్ రెడ్డి అంగీకరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ కు, ప్రభుత్వానికి అంతా తానే అయి వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు కాంగ్రెస్ పార్టీలో కనిపించేవి. కానీ తర్వాత రోశయ్య, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హయాంలోనూ గ్రూపులు బాహాటంగా బయటపడేవి. కానీ మళ్లీ 2004 నాటి పరిస్థితులు కాంగ్రెస్ లో కనిపిస్తున్నాయన్నది వాస్తవం. కాంగ్రెస్ లో సీనియర్ నేతల నుంచి మంత్రుల వరకూ ఎవరూ రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ధిక్కరించే పరిస్థితులు లేవు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా రేవంత్ రెడ్డి కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని బలంగా నమ్ముతుంది. అదే సమయంలో నాయకత్వం మరొకరికి చేతుల్లోకి బదిలీ చేసే ఆలోచన కూడా వారిలో కనిపించకపోవడం విశేషం. ఎందుకంటే సాఫీగా సాగుతున్న ప్రభుత్వంలో వేలు పెట్టడం ఇష్టం లేక మౌనంగా ఉంటుందిమరొకవైపు పార్టీలోనూ రేవంత్ రెడ్డి

2 లో

## అసెంబ్లీకి కేసీఆర్



**తెలంగాణ రాజకీయాలు రంజుగా మారబోతున్నాయి. ఇప్పట్లో ఎన్నికలు లేవు.. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు. ఇన్నిరోజులపాటు లోకల్ బాడీ ఎలక్షన్లో జనాలు ఎంటర్టైన్మెంట్ పొందారు. ఇంకా ఆ హ్యాంగ్ ఓవర్ నుంచి తెలంగాణ ప్రజలకు కోలుకోలేదు. అయితే అంతకుమించిన డబుల్ ఎంటర్టైన్మెంట్ ఇవ్వడానికి తెలంగాణ పొలిటికల్ లీడర్లు సిద్ధంగా ఉన్నారు..**

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 27:**
ఈనెల 29 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రారంభమవుతుంది. ఈ సమావేశాలకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. ఎర్రవల్లి క్షేత్రంలో మాజీ మంత్రులతో కెసిఆర్ మాట్లాడారు. ఈ నేపథ్యంలో తాను అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్నట్టు వారితో చెప్పారు.. ఆ మాజీ మంత్రులు మీడియాకు లీకులు ఇవ్వడంతో ఈ వార్త తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో విపరీతమైన చర్చకు దారితీస్తోంది. అసెంబ్లీకి వచ్చి, తెలంగాణ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని కెసిఆర్ ప్రణాళిక రూపొందించారని తెలుస్తోంది. కాలేశ్వరం దగ్గర నుంచి మొదలుపెడితే ఫోన్ ట్యాపింగ్ వరకు ప్రతి వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావును ఇరుకున పెట్టడానికి ప్రణాళికలు రూపొందించారు రేవంత్ రెడ్డి. అయితే ప్రతి కేసులోనూ ఆరంభ శూరత్వం మాత్రమే కనిపిస్తోంది. అయితే ఈసారి ఫోట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్ ను గట్టిగా ఫిక్స్ చేయాలని రేవంత్ రెడ్డి భావించారు. అందువల్లే ఈ కేసును సజ్జనార్ కు అప్పగించారు. దీంతో ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ప్రభాకర్ రావు నుంచి మొదలు పెడితే తిరుపతన్న వరకు అందరిని విచారించింది. కెసిఆర్ కు నోటీసులు కూడా పంపింది. ఇటీవల కేసీఆర్ చాలా రోజుల తర్వాత మీడియా ముందుకు వచ్చారు. తెలంగాణ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అంతేకాదు, ముఖ్యమంత్రి సొంత జిల్లాలో నిర్మించే పాలమూరు, రంగారెడ్డి పథకంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం తోలు తీస్తానని హెచ్చరించారు. అవసరమైతే ఉద్యమం కూడా చేపడతానని స్పష్టం చేశారు. అటు రేవంత్ రెడ్డి కూడా ఈ విమర్శలపై తీవ్ర స్థాయిలో

...మిగతాది 2 లో



## రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది

- **బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లకు శుభాకాంక్షలు**

**జయభేరి, మహబూబాబాద్ :**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇవాళ మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓడిన వారికి, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.

...మిగతాది 2 లో

## పేదల పథకాన్ని రద్దు చేశారు



- **దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉంది**
- **మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేసి పేదల కడుపు కొట్టారు**

**జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 27:**
కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆరోపించారు. దీనిపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన

...మిగతాది 2 లో



## సంధ్యా ఘటనపై చార్జ్‌షీట్

- **ఏ-1గా సంధ్య థియేటర్ మేనేజ్మెంట్, ఏ-11గా అల్లు అర్జున్..**

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 27:**
హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ షో తొక్కిసలాట ఘటనలో పోలీసులు విచారణ పూర్తి చేశారు. కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు. అల్లు అర్జున్ పై కూడా అభియోగాలు నమోదు చేశారు. అల్లు అర్జున్ తో పాటు 23 మందిపై చార్జిషీట్ దాఖలయింది. ఏ 1గా సంధ్య థియేటర్ మేనేజ్మెంట్, ఏ 11గా అల్లు అర్జున్.. అల్లు అర్జున్ ఆయన మేనేజర్, వ్యక్తిగత సిబ్బందితో సహా 8 మంది బౌన్సర్లపై అభియోగాలు

...మిగతాది 2 లో

## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



2 లో

**జయభేరి, నెల్లూరు :**
ఏపీలో జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పుచేర్పులతో ముందుకు వెళ్లాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై ప్రజల నుంచి వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు.



## భారీ కుంభకోణం

- **ఈ ప్రభుత్వరంగ బ్యాంకులో 2,434 కోట్ల మోసం..!**

**జయభేరి, న్యూఢిల్లీ:**
దేశంలోని పురాతన, అత్యంత విశ్వసనీయ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంక్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి దృష్టి కొత్త పథకాలపై కాదు, ప్రధాన మోసాలపై ఉంది. దాదాపు రూ. 2,434 కోట్ల

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## వైకుంఠ ఏకాదశికి.. ముస్తాబు

**శ్రీనివాసమంగాపురంలో...**

డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 గంటల నుండి 1.30 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 1.35 నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 6 నుండి 7 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించనున్నారు. అదేవిధంగా డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.

**అప్పలాయగుంటలో ....**

అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువ జామున 12.05 నుండి 1.30 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. ఉదయం 1.35 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు తిరువీధి ఉత్సవం జరగనుంది. అనంతరం రాత్రి కైంకర్యాలు నిర్వహిస్తారు. డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహించనున్నారు.

**నారాయణవనంలో...**

నారాయణవనంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజామున 12.05 నుండి 1.30 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 1.35 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీవారి గ్రామోత్సవం, ఆస్థానం నిర్వహించనున్నారు. డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 6 నుండి 7 గంటల గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉదయం 8:15 నుండి 9 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది. అదేవిధంగా తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, చంద్రగిరిలోని శ్రీ కోదండరామాలయం, కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయం, పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయం, కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయం, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతిలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## అసెంబ్లీకి కేసీఆర్

స్పందించారు. ముందు నీకు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. దీంతో కేసీఆర్ అసెంబ్లీకి రావాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. వాస్తవానికి 2023లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత కేసీఆర్ రెండు పర్యాయాలు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. సుదీర్ఘకాలం ఆయన వ్యవసాయ క్షేత్రానికి పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు అసెంబ్లీకి కేసీఆర్ రావడం చర్చకు దారితీస్తోంది. ఒకవేళ కేసీఆర్ గనక సభలోకి పూర్తిస్థాయిలో ఉంటే.. చర్చ అర్థవంతంగా సాగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## అంతా తానై.. అన్నింటా తానై...

మాట చెల్లుబాటు అవుతుంది. పీసీసీ కార్యవర్గంలోనూ, అలాగే జిల్లా డీసీసీ అధ్యక్షుల ఎంపికలోనూ రేవంత్ చెప్పిన నేతలే పదవుల్లో ఫైనల్ అవుతున్నాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా రేవంత్ మాటకు జై కొట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నికల్లో గెలుపు, ఓటముల బాధ్యతను కూడా రేవంత్ రెడ్డి తానే స్వయంగా తీసుకుంటుండటం, ప్రత్యర్థి పార్టీలకు బలంగా సమాధానమిచ్చే మరొక నేత లేరు. అందుకే పార్టీలో వ్యతిరేక గళం విప్పే నేతలు సయితం నేడు సైలెంట్ అయిపోయారు. దీంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తిరుగులేని లీడర్ గా చెలామణి అవుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు

కార్యక్రమంలో మాట్లాడుతూ కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లకు శుభాకాంక్షలు. గెలిచిన వారికేగాక అధికార పార్టీ డబ్బును, ఆగడాలను ఎదిరించి తక్కువ ఓట్ల తేడాతో ఓడిన బీఆర్ఎస్ తరఫు సర్పంచ్ అభ్యర్థులకు కూడా అభినందనలు తెలియజేస్తున్నా. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం అలుపెరగకుండా కృషిచేసిన కార్యకర్తలకు కూడా నా అభినందనలు. సాధారణంగా సర్పంచ్ ఎన్నికలకు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వస్తాయి. కానీ ఇయ్యాల తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ తరఫు అభ్యర్థులు కూడా విజయాలు సాధించారు' అన్నారు. 'సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని తిమ్మినిబమ్మిని చేసే ప్రయత్నం చేసింది. స్వల్ప తేడాతో బీఆర్ఎస్ గెలిచిన చోట్ల రీ కౌంటింగ్ పేరు చెప్పి ఫలితాలను తారుమారు చేసింద్రు. కొన్ని ప్రాంతాల్లో ముందుగా బీఆర్ఎస్ గెలిచినట్లు చెప్పి.. తర్వాత కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే కాదు, దాదాపు అన్ని జిల్లాల్లో ఇలాంటివి జరిగాయి. కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ మంచి ఫలితాలు రాబట్టిందంటే ప్రజల్లో మార్పు వచ్చిందని అర్థం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైంది' అని కేటీఆర్ చెప్పారు.

## పేదల పథకాన్ని రద్దు చేశారు

సీడబ్ల్యూసీ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సహా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను రద్దు చేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి పేదల కంటే కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను ఆయన వ్యవసాయ చట్టాలతో పోల్చారు. నాడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగా, ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడానికి నాటి యూపీఏ ప్రభుత్వం ముందుచూపుతో గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.

## సంధ్యా ఘటనపై చార్జిషీట్

నమోదు చేశారు. సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగినట్లు నిర్ధారించారు. సినిమా ప్రమోషన్లలో భాగంగా అల్లు అర్జున్ తన వ్యక్తిగత సిబ్బందితో కలిసి సంధ్య థియేటర్‌కు వచ్చారు. ఈ క్రమంలోనే జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాద ఘటనకు అల్లు అర్జున్ పరోక్షంగా బాధ్యుడని పోలీసులు అభియోగాలు మోపారు. దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో అల్లు అర్జున్‌తో పాటు ఆయన మేనేజర్, వ్యక్తిగత సిబ్బంది, 8 మంది బౌన్సర్ల పేర్లను చేర్చారు. అల్లు అర్జున్‌ను పోలీసులు ఇప్పటికే ఈ కేసులో నిందితుడిగా చేర్చి, అధికారికంగా అరెస్ట్ ప్రక్రియను కూడా పూర్తి చేసినట్లు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. సంధ్య థియేటర్ యాజమాన్యం, మేనేజర్ కూడా ఈ ఘటనలో ప్రధాన బాధ్యులుగా తేలారు. థియేటర్ సామర్థ్యానికి మించి జనాలు వస్తున్నారని తెలిసినా, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వడంలో విఫలమవడం వల్లనే ఈ ప్రాణనష్టం జరిగిందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు. థియేటర్ వద్ద కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదని సాంకేతిక ఆధారాలతో పోలీసులు నిరూపించారు.సంధ్యా థియేటర్ క్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడలేదు. శ్రీతేజ్ మెదడుకు గాయం కావడంతో కోలుకోవడానికి సుదీర్ఘ కాలం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. శ్రీతేజ్ పేరుతో రెండు కోట్లు డిపాజిట్ చేశారు. ఆ వడ్డీతో పాటు చికిత్సకు అయ్యే ఖర్చులను పుష్ప నిర్మాతలు, అల్లు అర్జున్ భరిస్తున్నారు. తొక్కిసలాట జరిగి ఏడాది అయిన సందర్భంగా శ్రీతేజ్ ను పలువురు పరామర్శించారు.

# టాలీవుడ్ లో డ్రెస్సింగ్ వార్

**సినిమా ఇండస్ట్రీ అన్నాక వివాదాలు కొత్తేమీ కాదు. కానీ, ఇద్దరు పాపులర్ సెలబ్రిటీల మధ్య మాటల యుద్ధం జరిగితే అది సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతుంది. రీసెంట్‌గా టాలీవుడ్ సీనియర్ హీరో, బిగ్ బాస్ ఫేమ్ శివాజీ మరియు స్టార్ యాంకర్ అనసూయ భరద్వాజ్ మధ్య జరిగిన వివాదం టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయింది. మహిళలు, హీరోయిన్ల డ్రెస్సింగ్ గురించి శివాజీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.**



శివాజీని కొందరు సమర్థిస్తే, కొందరు విమర్శించారు. శివాజీకి అనసూయ కూడా కౌంటర్ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలపై దీనికి ఆయన వివరణ కూడా ఇచ్చుకున్నారు. అయితే ఇది ఇంతటితో ఆగలేదు. తాజాగా అనసూయ మరో సంచలన ట్వీట్ చేసింది. 'కొంతమంది పురుషులు.. ఇంకా కొంతమంది మహిళలు కూడా.. నా వయసును ఉపయోగించి నన్ను తక్కువగా చూపించడానికి.. నన్ను చిన్నగా భావింపజేయడానికి ప్రయత్నిస్తున్నారు.. ఈ విధమైన ఆలోచన కలిగిన వారు ఎక్కువగా ప్రగతిశీల మహిళలను లక్ష్యంగా చేసుకుంటారు.. ఇది మహిళలపై నియంత్రణ కోల్పోతామన్న భయం వల్ల.. అలాగే బలహీనమైన పితృస్వామ్య అహంకారాన్ని పోషించుకోవాలనే ఉద్దేశంతో జరుగుతుంది. ఇది అందరి పురుషుల గురించీ లేదా అందరి మహిళల గురించీ కాదు. కానీ నేను పురుషులు.. మహిళలు.. అందరికీ విన్నపం చేస్తున్నాను.. దయచేసి విస్తృతంగా ఆలోచించండి. పాత తరాలు నేర్చుకున్నవి లేదా అలవాటుపడ్డ ఆలోచనలు మనం తప్పనిసరిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం లేదు.మనం మార్పును ఎంచుకోవచ్చు. మన హీరోయిన్లు వేసుకొనే బట్టలు చూస్తే మనకే దరిద్రమనిపిస్తుంటుంది. హీరోయిన్లు ఏమనుకొన్నా పర్వాలేదు. మీ అందం నిండుగా కట్టుకొనే చీరలో.. నిండుగా కప్పుకొనే దుస్తుల్లోనే ఉంటుంది తప్పితే.. సామాన్లు కనపించే దుస్తుల్లో ఉండదు. మీరు అర్ధనగ్నంగా కనిపించే దుస్తులు వేసుకొన్నప్పుడు చాలా మంది మీ ముందు నవ్వుతారు. కానీ మనసులో దరిద్రపు ముండ ఇలాంటి బట్టలు ఎందుకు వేసుకొంటారు? కొంచెం మంచి బట్టలు వేసుకొంటే బాగుంటుంది కదా అని లోపల అనాలనిపిస్తుంది. ఆ మాటలు బయటకు అనలేం. స్త్రీ అంటే ప్రకృతి.. ఎంత అందంగా ఉంటే.. అంత గౌరవం పెరుగుతుంది. ప్రకృతి మాదిరిగానే మా అమ్మ సావిత్రి, సౌందర్య మాదిరిగా చక్కగా కనిపిస్తుంటుంది. గ్లామర్ ఒక దశ వరకే ఉండాలి. కానీ హద్దు మీరి ఉండకూడదు. స్వేచ్ఛ అనేది అదృష్టం. మనం వేష, భాషల వల్లే గౌరవం, స్వేచ్ఛ లభిస్తుంది. చీరకట్టు మహిళలకే విశ్వసుందరి అవార్డులు లభించాయి అని శివాజీ అన్నారు.మన గౌరవాన్ని.. మన స్వేచ్ఛను కాపాడుకోవచ్చు.. ఒకరికొకరం శక్తినివ్వాలి.. మద్దతుగా నిలవాలి.. మన విలువ మన ఎంపికల నుంచే వస్తుంది.. మరే దానితో కాదు. అంతేకాకుండా కొంతమంది మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.. మీ పని బాధ్యతతో చేయాలి.. ఈ విధమైన మహిమాపరచడం సమంజసం కాదు, అభినందనీయం కాదు.అలాగే.. జరుగుతున్న ప్రతిదానితో సంబంధం లేకుండా.. నేను ఎల్లప్పుడూ అండగా నిలుస్తాను.. బాధపడకుండా.. ప్రభావితం కాకుండా.. తాకబడకుండా.. మరియు బలంగా.. ఈ మొత్తం సంభాషణ చాలా కాలంగా వినబడని మరియు నిర్లక్ష్యం చేయబడిన సమాజంలోని ఒక వర్గాన్ని సూచించడం గురించి మాత్రమే..చివరికి నేను ఎల్లప్పుడూ అలాగే జీవిస్తాను, చెబుతాను. ఇంకొక్కటి లాస్ట్ చెప్తా ఈరోజుకి.. ఉన్న ఇష్యూ నీ అడ్రస్ చేయటం చేతగాక నా గురించి, వయసు గురించి ప్రస్తావించడం సిగ్గు చేటు. ఆంటీ అంటున్న మగవాళ్ళు, ఆడవాళ్ళు..ఆయన్ని మాత్రమే గారు అంటున్నరు..నాకు 40, ఆయనకు 54 అనుకుంటా. పర్సనల్ గా నో ఫిట్‌నెస్ ని "గ్లామర్" ని మెయింటెయిన్ చేస్తున్నాం.. ఈ అనే వాళ్ళందరూ నిత్య యవ్వనులు అది వేరే విషయం అనుకోండి. సర్లెండి.. ఇంకా ఇంతకంటే ఏం చెప్పిన చెవిటోడి ముందు శంఖం ఊదినట్టే.. మెర్రీ క్రిస్మస్!! ఇది మరొక రోజు.. మంచి ఆహారం తీసుకోండి.. మన ప్రియమైన వారితో సంతోషకరమైన సమయాన్ని గడపండి'' అని రాసుకొచ్చింది అనసూయ. మరో ఇంద్రజ మాట్లాడుతూ.. "నా బాడీ నా ఇష్టం. నాకు నచ్చిన డ్రెస్ నేను వేసుకున్నాను.. నువ్వు ఎందుకు అడుగుతున్నావు అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కానీ నీ ఇష్టం అని పబ్లిక్ గా బట్టలు వేసుకుని రావడం.. జనాల మధ్యలో.. మీడియాలో నీ ఫోటోస్, వీడియోస్ పెట్టడం నీకు ఎంత హక్కు ఉందని నువ్వు అంటున్నావో..న డ్రెస్సింగ్ అభ్యంతకరంగా..చీప్ గా ఉన్నప్పుడు దాని గురించి అడిగే హక్కు కూడా ఎదుటివారికి ఉంటుంది. పబ్లిక్ లో ఇలా ఉండాలని ఒకటి ఉంటుంది. ఇంట్లో ఉన్నట్లు.. ఇంట్లో మాట్లాడినట్లు బయట ఉంటాను అంటే కుదరదు. పబ్లిక్ లో ఎలా ఉండాలి అనేది ఒక కోడ్ ఉంటుంది. అది నీ ఇష్టం నేను వేసుకుంటాను అంటే.. ఓకే కానీ.. వేసుకున్నాక కామెంట్స్ చేయొద్దు అనే రైట్స్ మాత్రం నీకు లేవు" అని అన్నారు "అసభ్యకరమైన బట్టలు మీ పబ్లిక్ లో కాదు.. మీ పర్సనల్ ప్లేస్ లో వేసుకోండి.. పబ్లిక్ లో వేస్తే అలాగే కామెంట్స్ చేస్తారు. అన్నింటినీ భరిస్తేనే బయట అలాంటి డ్రెస్సింగ్ వేసుకోండి. లేదంటే వేసుకోవద్దు. కొందరి డ్రెస్సింగ్ చూస్తే ఇవేమి డ్రెస్సులు అనిపిస్తుంది. అలాంటి కాస్ట్యూమ్స్ తో ఎలా కంఫర్ట్ గా ఉంటారు అనిపిస్తుంది. అందంగా ఉండాలి.. ట్రెండింగ్ గా ఉండాలి. కానీ ఛీ అనేలా ఉండకూడదు. సెలబ్రిటీలు ఈ విషయంలో స్ట్రిక్ట్ గా ఉండాలి. మిమ్మల్ని చూసి ఫాలో అయ్యేవాళ్ళు ఉన్నారు కాబట్టి. మనల్ని ట్రీట్ చేసే విధానం బట్టల్లో కూడా ఉంటుంది "అని అన్నారు.

## జిల్లాల పునర్విభజనపై సీఎం కీలక నిర్ణయం


గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా 3 జిల్లాలు , 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో సహా వివిధ మార్పులపై నోటిఫికేషన్ విడుదలైంది. దీనిపై నెల రోజుల పాటు ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు రాగా... వాటిపై క్యాంపు కార్యాలయంలో మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజకవర్గంలోని 5 మండలాలలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయాలన్న అంశంపైనా చర్చ జరిగింది. దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక విస్తీర్ణపరంగా పెద్దదైన ఆదోనిని రెండు మండలాలుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. మరోవైపు అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. మునగపాకను అనకాపల్లి డివిజన్‌లోనూ, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు కానున్న పోలవరం జిల్లాలో ఎటువంటి మార్పు చేయలేదు. ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా యధావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు. అయితే రాయచోటిని అన్నమయ్య జిల్లాలోనే ఉంచే విధంగా సీఎంను ఒప్పిస్తానన్నారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి. శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చాలని నిర్ణయించారు. అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు, కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్ పరిధిలోకి, అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకాశం జిల్లాలోకి మార్చేలా నిర్ణయం తీసుకున్నారు. కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్చి ప్రకాశం జిల్లాలో వాటిని విలీనం చేయనున్నారు. కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్చనున్నారు.

ఇక పలమనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్చనున్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చడం, సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్చబోతున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయనున్నారు. కదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమదగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయడంతో పాటు గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది.

## భారీ కుంభకోణం

విలువైన మోసాన్ని గుర్తించినట్లు బ్యాంక్ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి తెలిపింది. ఈ కేసులో కోల్‌కతాకు చెందిన SRE గ్రూప్‌కు చెందిన రెండు కంపెనీలు ఉన్నాయి. బ్యాంకింగ్ రంగంలో ఇటువంటి కేసులు ప్రతిరోజూ వెలుగులోకి వస్తున్నాయి. బ్యాంకు నిధులు ఎంత సురక్షితంగా ఉన్నాయో, మోసం ఎలా జరిగిందో అనే ప్రశ్నలను సామాన్య ప్రజలలో లేవనెత్తుతున్నాయి. స్టాక్ ఎక్స్ఛేంజీలకు బ్యాంక్ అందించిన సమాచారం ప్రకారం.. ఈ మోసం రెండు వేర్వేరు ఖాతాలలో జరిగింది. SREI ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎస్ఆర్ఈఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్. శ్రేయ్ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ ఖాతాల్లో రూ.1,241 కోట్లు, శ్రేయ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ ఖాతాల్లో రూ.1,193 కోట్ల మోసం జరిగినట్లు డేటా వెల్లడించింది. మొత్తం రూ.2,434 కోట్లు. బ్యాంక్ తన నివేదికలో దీనిని "రుణగ్రహీత మోసం"గా వర్గీకరించింది. అంటే రుణం తీసుకునే సమయంలో లేదా దాని వినియోగం సమయంలో గణనీయమైన మోసం జరిగింది. ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఎలా దుర్వినియోగం అవుతుందో అర్థం చేసుకోవడం ముఖ్యం. బ్యాంకింగ్‌లో ఒక కంపెనీ ఒక నిర్దిష్ట ప్రాజెక్ట్ లేదా ప్రయోజనం కోసం బ్యాంకు నుండి రుణం తీసుకుని, రుణాన్ని ఖర్చు చేయడానికి బదులుగా, దానిని ఇతర ప్రయోజనాలకు మళ్లించినప్పుడు లేదా మరొక కంపెనీకి మళ్లించినప్పుడు అది మోసానికి కారణమవుతుంది. 1989లో స్థాపించిన ష్రే గ్రూప్ విషయానికొస్తే ఇది ప్రధానంగా నిర్మాణంలో ఉపయోగించే యంత్రాలకు నిధులు సమకూర్చింది. అయితే కాలక్రమేణా, కంపెనీ రుణ భారం పెరిగింది. అ తిరిగి చెల్లింపులు చెల్లించలేకపోయింది. పరిస్థితి చాలా దిగజారింది. క్టోబర్ 2021లో RBI జోక్యం చేసుకుంది. పాలనా లోపాలు, దాదాపు రూ. 28,000 కోట్ల డిఫాల్ట్‌ల కారణంగా సెంట్రల్ బ్యాంక్ కంపెనీ బోర్డును రద్దు చేసింది. తరువాత నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ద్వారా పరిష్కార ప్రణాళికను ఆమోదించినప్పటికీ, దర్యాప్తు కొనసాగుతోంది.

బ్యాంకు మోసం జరిగినప్పుడల్లా ఖాతాదారులు ముందుగా ఊపిరి పీల్చుకుంటారు. అయితే పరిస్థితి అదుపులో ఉందని PNB తెలిపింది. దీని కోసం ఇప్పటికే సన్నాహాలు చేస్తున్నట్లు బ్యాంక్ స్పష్టం చేసింది. యినప్పటికీ ఇందులో ఉన్న మొత్తం గణనీయంగా ఉంది. 2018 ప్రారంభంలో PNB నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ కుంభకోణం అందరికి తెలిసిందే. ఆ సమయంలో వేల కోట్ల విలువైన అండర్‌టేకింగ్ లెటర్స్ దుర్వినియోగం అయ్యాయి. ఇది మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థను కుదిపేసింది. అయితే ప్రస్తుత కేసు భిన్నంగా ఉంది. ఇది వాణిజ్య ఫైనాన్సింగ్ కాదు, కార్పొరేట్ రుణ మోసానికి సంబంధించినది. గొప్పతనం ఏమిటంటే, బ్యాంక్ సమస్యను సకాలంలో గుర్తించి నిబంధనల ప్రకారం నివేదించింది.



# ఏపీలో 29 జిల్లాలు

జయభేరి, విజయవాడ, డిసెంబర్ 27:

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్విభజనపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.గత నెల 27న ప్రభుత్వం జిల్లాల ఏర్పాటుపై ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ గడువు నేటితో ముగియడంతో, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు వచ్చాయి. ఈ అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.సమావేశంలో కొన్ని కీలక ప్రతిపాదనలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ష్ట్రవ్యాప్తంగా జిల్లాల సరిహద్దులు, కొత్త డివిజన్లు, మండలాల ఏర్పాటుపై ప్రభుత్వానికి మొత్తం 927 అభ్యంతరాలు, వినతులు అందాయి. ప్రభుత్వం నిర్దేశించిన గడువు నేటితో ముగియడంతో, అందిన ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. భౌగోళిక పరిస్థితులు, ప్రజల సౌకర్యం, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అభ్యంతరాలను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పునర్విభజన ప్రక్రియ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే. గతంలో జరిగిన విభజనలో కొన్ని చోట్ల ప్రజలకు జిల్లా కేంద్రాలు దూరం కావడం, మరికొన్ని చోట్ల భౌగోళిక వైరుధ్యాలు ఉండటంతో, ప్రస్తుత ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తోంది. కొత్తగా ఏర్పాటు కాబోయే డివిజన్లు , మండలాల వల్ల అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం అనంతరం, అభ్యంతరాల పరిశీలన పూర్తి చేసి డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 1 నుండి కొత్తగా ఏర్పాటైన జిల్లాలు లేదా డివిజన్లు పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పునర్విభజన కేవలం కాగితాల మీద మార్పు కాదని, ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తుది నోటిఫికేషన్ వెలువడే వరకు ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను కోరారు. గతంలో విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌లోని పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కొన్ని మండలాలను ఒక డివిజన్ నుండి మరొక డివిజన్‌కు, మరికొన్నింటిని ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు మార్చారు. జిల్లా కేంద్రం చాలా దూరంగా ఉన్న మండలాలను, ప్రజల కోరిక మేరకు దగ్గరగా ఉన్న జిల్లా కేంద్రానికి అనుసంధానించేలా సరిహద్దులను సవరించారు. నెల్లూరు, గూడులు సహా పలు చోట్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను ప్రజాభిప్రాయానికి తగ్గట్లుగా మార్చినట్లుగా తెలుస్తోంది. తుది నోటిఫికేషన్ తర్వాత పూర్తి వివరాలు తెలియనున్నాయి. ముఖ్యంగా రాజంపేటను కడపలో, రాయచోటిని మదనపల్లె జిల్లాలో, గూడూరును నెల్లూరు జిల్లాలో, పొదిలిని ప్రకాశం జిల్లాలో, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపడం వంటి అంశాలపై కూడా చర్చించారు. అందిన అన్ని అభ్యంతరాలను సమీక్షించిన అనంతరం డిసెంబర్ 31న పునర్విభజనపై తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాగా, ఇటీవల ప్రకటించిన 3 కొత్త జిల్లాలతో కలిపి రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 29కి చేరనుంది.

# యాదగిరీశుడికి ధనుర్మాస వైభవం

- శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య రాబడి రూ.56.50 లక్షలు

జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 27:



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం యాదగిరి కొండపైన ఉన్న ముఖ మండపం ఉత్తర భాగంలోని హాల్‌లో గోదాదేవి అమ్మవారిని వేంచింపజేసి తిరుప్పా కార్యక్రమాన్ని అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని శ్రీగోదాదేవికి విశేష తిరువారాధన, తిరుప్పావై సేవాకాలము, శాత్తుమొరైని నిర్వహించారు. మహిళలు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వరుస సెలవులు రావడంతో స్వామి వారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఆలయంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్య పూజలు కొనసాగుతున్నాయి. శనివారం తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణపుష్పార్చన, శ్రీ సత్య నారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**శ్రీనారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా శనివారం రూ.56,50,008 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.2,30,900, బ్రేక్ దర్శనం ద్వారా రూ.4,44,900, రూ.150 వీఐపీ దర్శనం ద్వారా రూ.9,45,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.6,14,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.60,716, ప్రసాద విక్రయం ద్వారా రూ.15,12,940, కల్యాణకట్ట ద్వారా రూ.73,000తో పాటు వివిధ శాఖలు, పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**స్వామివారి సేవలో ప్రముఖులు..**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మెంబర్ జస్టిస్ పుష్ప సత్యనారాయణ, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.దండపాణి దర్శించుకున్నారు. శనివారం యాదగిరిగుట్టకు వచ్చిన వారు స్వామి, అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు.

# జీహెచ్ఎంసిలో పీర్జాదిగూడ సర్కిల్ పేరును మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

- బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్రంలో జీహెచ్ఎంసితో పాటు అన్ని కార్పొరేషన్ లలో అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిచిన పీర్జాదిగూడ కార్పొరేషన్
- అన్ని కార్పొరేషన్లకు, మున్సిపాలిటీకు రోల్ మోడల్ గా నిలిచి అనేక అవార్డులను పొందిన పీర్జాదిగూడ కార్పొరేషన్
- వివిధ కార్పొరేషన్, మునిసిపాలిటీల అధికారుల బృందాలకు అభివృద్ధిలో స్టడీ టూర్ అందించిన పీర్జాదిగూడ కార్పొరేషన్
- ఎవరు గుర్తుపట్టని పీర్జాదిగూడ ప్రాంతాన్ని రాష్ట్ర, దేశ స్థాయిలో పేరు రావడానికి కృషి చేసి ఫలితాలు సాధించిన గత పాలకవర్గం.
- జీహెచ్ఎంసి లో కలిసే సర్కిల్ కి పీర్జాదిగూడ పేరునే కేటాయించాలని డిమాండ్.



జయభేరి, మేడిపల్లి :

జీహెచ్ఎంసి విస్తరణలో భాగంగా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ కూడా విలీనం అయిన విషయం విదితమే.. అలాగే పీర్జాదిగూడ సర్కిల్ పేరు కేటాయించి ఇప్పుడు పీర్జాదిగూడ సర్కిల్ పేరుని తొలగించడాన్ని బీఆర్ఎస్ పార్టీ పిఎంసి ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పీర్జాదిగూడ సర్కిల్ గా పేరు ను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేవలం 5 సంవత్సరాల సమయంలో కార్పొరేషన్ పాలకవర్గం మేయర్ చేసిన అభివృద్ధి దేశంలో, రాష్ట్రంలో అనేక అవార్డులను తెచ్చిపెట్టడమే కాక అనేక కార్పొరేషన్, మునిసిపాలిటీల నుండి అధికారులు స్టడీ టూర్ చేసేలా, పర్యటించేలా చేసిందని చెప్పాలి. అసెంబ్లీలో సైతం పలుసార్లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి గురుంచి ప్రస్తావించడం గమనార్హం. తడి, పొడి చెత్త ను వేరువేరుగా సేకరించడం, వ్యర్థాలతో ఎరువులను తయారు చేయడం, చెత్త డంపింగ్ లేకుండా చూడడం, అట్టి వ్యర్థాల ద్వారా ఆదాయాన్ని పొందడం, అధునాతన స్మశాన వాటికను అన్ని మతాల వారికి ఒకే దగ్గర అభివృద్ధి చేయడం, అత్యదిక శాతం గ్రీనరీని తయారు చేయడం, అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని ఏర్పాటు చేయడం, FSTP ప్లాంట్ ని ఏర్పాటు చేసి మల,మూత్ర వ్యర్థాలను ఎరువుగా మార్చడం, వరదల్లో తెగిపోయిన చెరువు కట్టలను మినీ ట్యాంక్ బండ్ గా పునర్నిర్మించడం, కరోనా ఐసోలాషన్ సెంటర్ లతో అనేక మందికి వైద్యం అందించడం, సెట్విన్ ద్వారా అనేక మంది మహిళకు, యువతీ యువకులకు వృత్తి మెలకువలు నేర్పించి ఉపాధి అవకాశాలను కల్పించడం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పీర్జాదిగూడ పేరును రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత. అలాంటి పీర్జాదిగూడ సర్కిల్ పేరును మారుస్తూ రాజకీయం చేయడం తగదని మొదట కేటాయించినట్లు పీర్జాదిగూడ సర్కిల్ పేరు ఉండాలని డిమాండ్ చేశారు.



# చందానగర్ సర్కిల్ పేరు మార్చడానికి కారణాలు ఏమిటి చెప్పగలరా?

- హైద్రాబాద్ మొత్తం లో ఒక్క చందానగర్ సర్కిల్ పేరు ను ఎవరి కోసం మార్చారు?
- సర్కిల్ కార్యాలయాలన్నీ చందానగర్ లో..... పేరు మాత్రం మియపూర్?

జయభేరి, చందానగర్ :

కొత్త సర్కిల్ గా మియపూర్ పేరు పెట్టడం ఎవరికి అభ్యతరం కాదు. కానీ చందానగర్ సర్కిల్ పేరును తీసివేయటాన్ని తీవ్రంగా కండిస్తున్నాం. రాజకీయాలకు అతీతంగా నాయకులు స్పందిస్తారా? లేరా? ప్రజాప్రతినిధుల అండతో పేరు మార్చడాన్ని కండిస్తున్నాం. స్థానిక ప్రజాప్రతినిధులకు చందానగర్ సర్కిల్ పేరు తెసివేయటానికి బాధ్యత వహిస్తారా? లేదా? కొంత మంది ప్రజాప్రతినిధుల (బినామిల)కోసమే పేరు మార్పు? దశాబ్దాకాలంగా ఉన్న చందానగర్ పేరు ని తీసివేయటం ఎవరి ప్రోద్బలం? ప్రజాప్రతినిధుల స్వలాభం కోసం అధికారులు పని చేయడం దారుణం. పార్టీలకు అతీతంగా నాయకులు అందరం స్పందించాలి అని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు.

# రచ్చా యాదగిరి సేవలు చిరస్మరణీయం

- కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి

జయభేరి, యాదగిరిగుట్ట:



ఇటీవల మృతి చెందిన యాదగిరిగుట్టకు చెందిన ప్రముఖ రచయిత, గ్రామీణ అనుభవ వైద్యుడు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నేత డాక్టర్ రచ్చ యాదగిరి కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ రచ్చ యాదగిరి గ్రామీణ వైద్యుడిగా అనేక సంవత్సరాలు యాదగిరిగుట్టతో పాటు వందలాది గ్రామాల ప్రజలకు విశేష సేవలు అందించాలని అన్నారు. చాలా తక్కువ ఖర్చుతో అద్భుతమైన వైద్య సేవలు అందించిన ఘనత డాక్టర్ రచ్చ యాదగిరి దక్కుతుందని అన్నారు. ఆయన వైద్య సేవల వల్ల అనేక మంది అనేక రోగాల నుండి విముక్తి పొందడమే కాకుండా అనేక రకాలుగా లాభపడ్డారని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా డాక్టర్ రచ్చ యాదగిరి కవి,రచయితగా ఆయన అనేక పుస్తకాలు రాశారని... సాహిత్య సేవలో ఆయన తరించారని అన్నారు. అద్భుతమైన ఆయన రచనల ద్వారా సమాజానికి ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బిఆర్ఎస్ నాయకులు అంకం నరసింహ, బబ్బూరి వెంకటేష్,బుడిగె సత్తయ్య,కంసాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభలో సమోసాల కొట్లాట

జయభేరి, లక్నో డిసెంబర్ 27:



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అనూహ్య ఘటనకు వేదికైంది. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగిస్తున్న సమయంలోనే సభకు హాజరైన కొందరి మధ్య సమోసాల కోసం తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.లక్నోలో వాజ్‌పేయి స్మారక చిహ్నాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ బహిరంగ సభలో ప్రసంగించారు. అదే సమయంలో సభ ప్రాంగణంలో సమోసాల పంపిణీ విషయంలో వివాదం చెలరేగింది. సమోసాలు కొందరికి అందకపోవడంతో మాటామాటా పెరిగి అది కాస్తా కొట్లాటకు దారితీసింది.సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న వీడియో ప్రకారం ముగ్గురు వ్యక్తులు కలిసి ఒకరిపై పిడిగుద్దులు, తన్నులతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో బాధితుడు కుర్చీల వరుసలపై పడిపోయాడు. ప్రధాని ప్రసంగం నేపథ్యంగా వినిపిస్తుండగానే ఈ ఘర్షణ జరగడం గమనార్హం.ఈ ఘటనపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "రాజకీయాల కన్నా సమోసాలే ముఖ్యం" అంటూ కొందరు కామెంట్ చేయగా, మరికొందరు "వన్ నేషన్, వన్ సమోసా" అనే హ్యాష్‌ట్యాగ్‌తో సెటైర్లు వేస్తున్నారు.

# గౌటి గణేష్ కు మాజీ డిసిసిబీ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శ



జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 27:

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన గౌటి గణేష్ అనారోగ్య కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి ఇంటికి వెళ్లి మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆవుల మమతాసాయి యాదవ్, మున్సిపల్ 10 వార్డు అధ్యక్షులు అన్నందాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, కాప్రా :

కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్ పరిధిలోని వంపు గూడ గౌరినాథ పురంలో 50 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన UGD పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ కాప్రా డివిజన్ ప్రెసిడెంట్ బైరి నవీన్ గౌడ్, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.



రాచకొండ పోలీస్ కమిషనరేట్ మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ CH శ్రీధర్, ఐపీఎస్ IPSని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, BRS పార్టీ డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జయభేరి, ఉప్పల్

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

- రూ.1 కోటి 25 లక్షలతో ఉప్పల్ న్యూ భారత నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం



జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో కోటి 25లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే న్యూ భారత నగర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూస మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ మెట్టు కనక రెడ్డి, బండి మల్లారెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కప్పరి యెల్లేష్ కుమార్, గుడి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు వేముల దుర్గారెడ్డి, సుగామంచి చౌడమ్మా, గుండ్లపల్లి మాలతి, తుంగ వెంకటమ్మ, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, పంగ నరసింహారెడ్డి, దోమకొండ నర్సింలు, పూల లీగం, సల్ల ప్రభాకర్ రెడ్డి, రవి యాదవ్, మీశ్రీ లాల్ గొందే, కే వెంకట సుబ్బారావు, న్యూ భరత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించిన డీసీపీ ఆకాంక్ష్ యాదవ్



జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 27:

ఈనెల 30న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం యాదగిరిగుట్టకు వచ్చిన ఆయన ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, ఆలయ ఈవో వెంకట్రావుతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. వైకుంఠ ఏకాదశికి స్వామి,అమ్మవార్ల దర్శనార్థం భక్తులు భారీగా తరలివస్తారని,భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు,భద్రతా చర్యలు ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆయన ఆదేశించారు. భక్తుల వస్తు సామాగ్రి తనిఖీ చేసే కొత్త బ్యాగేజీ స్కానర్ ట్రయల్ రన్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆలయ డిప్యూటీ ఈవో డి.భాస్కర్ శర్మ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.దయాకర్ రెడ్డి,ఎస్పీఎఫ్, పోలీసు సిబ్బంది,ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.





# తై బజార్ వసూలు నిలిపివేయాలి

- అమరం జైపాల్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**
గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో తై బజార్ వసూళ్లను డిసెంబర్ 31 తో ముగించాలని కోరుతూ గుండ్లపోచంపల్లి మాజీ కౌన్సిలర్ అమరం జైపాల్ రెడ్డి శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. గత మార్చిలో మున్సిపాలిటీ వేలంపాటలో రూ.21 లక్షల 54 వేలకు నిర్వహకులు తై బజార్ ను దక్కించుకున్నారు. ప్రస్తుతం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ జీహెచ్ఎంసీ లో విలీనం చేసి 299 డివిజన్ గా మార్చడం జరిగింది. కావున 31 డిసెంబర్ 2025 నాటితో తై బజార్ వసూలు నిలిపివేయలని జైపాల్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భేరి బాలరాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు

- భాజపా జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్



**జయభేరి, మేడ్చల్ :**
పార్టీ కోసం కష్టించి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని భాజపా జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అన్నారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ భాజపా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మహేష్‌ను జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ భాజపా అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఎల్లంపేట్ మాజీ సర్పంచ్ జగన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్, మాజీ కౌన్సిలర్ రాజిరెడ్డి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్, కిరణ్ రెడ్డి, సతీష్ సాగర్, జనార్థన్ రెడ్డి, వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**జయభేరి, మేడ్చల్ :**
మేడ్చల్ సర్కిల్ పరిధి గుండ్ల పోచంపల్లి డివిజన్ లోని సుతారిగూడ స్మశాన వాటిక స్థల సేకరణ కోసం శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. స్మశాన వాటికకు దారి చూపాలంటూ ప్రజావాణిలో సుతారిగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్ కలెక్టర్ ను కోరడంతో ఆయన ఆదేశాల మేరకు స్మశాన వాటిక లో ఉన్న సమస్యలను పరిశీలించారు. రహదారి నిర్మాణానికి సాధ్యసాధ్యాలను పరిశీలించారు. సుతారిగూడ చెరువులో మురుగు నిండడంతో స్మశాన వాటికకు రాకపోకలు నిలిచిపోయాయని తాత్కాలికంగా రహదారి నిర్మించి అంత్యక్రియలకు ఆటంకాలు లేకుండా చూడాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రవి కుమార్, మున్సిపల్ ఆర్ఓ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది లింగ ప్రసాద్ గౌడ్, శేషిధర్ రెడ్డి, గ్రామస్తులు చింతల పెంటయ్య, చిల్ల నాగేష్, చింతల హరిబాబు, చింతల నాగరాజు, చింతల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి పురం మహేష్



**జయభేరి, మేడ్చల్ :**
పురం మహేష్ తిరిగి బీఆర్ఎస్ లో చేరారు. పార్టీ కి రాజీనామా చేసి కొద్ది రోజుల క్రితం బీజేపీ లో చేరిన పురం మహేష్, సాదు సత్యనారాయణలు తిరిగి మళ్ళీ బీఆర్ఎస్ పార్టీలో గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వంటేరు వాళ్ళకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఒకే హాల్ లో 150 మంది విద్యార్థుల పరీక్ష

- మాతృశ్రీ కాలేజీలో విద్యార్థుల ఆందోళన

**జయభేరి, రంగారెడ్డి:**
నాదర్గుల్ మాతృశ్రీ కాలేజీలో ఎగ్జామ్స్ సెంటర్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విద్యార్థులు ఆరోపించారు. థర్డ్ ఇయర్ ఫైనల్ సెమిస్టర్ ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థులను ఒకే హాల్లో 150 మంది విద్యార్థులను కూర్చోపెట్టారు. కాలేజీలో సరైన వసతులు ఏర్పాటు చేయకపోవడంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒకే హాల్లో 150 మంది ఎలా ఎగ్జామ్ రాస్తారంటూ నిలదీసారు.

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా..

- కారు గుర్తు లేకుంటనే ఇన్ని గెలిచాం, రేపు కారు గుర్తుంటే ఎన్ని గెలుస్తం.
- కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తుకు వస్తరు, అందుకే రేవంత్ రెడ్డి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు.
- తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్
- 4 వేల పింఛన్, మహిళలకు 2500, తులం బంగారం రాలేదు
- కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.
- 12 గంటలకు మించి వ్యవసాయానికి కరెంట్ ఇవ్వడం లేదు
- రెండేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతున్నది.
- రేవంత్ రెడ్డికి దిమ్మ తిరిగేలా తీర్పు ఇచ్చారు తెలంగాణ పల్లె ప్రజలు.
- మళ్లీ కేసీఆర్ సార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.
- ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయి..
- రైతుల పక్షాన నిలబడుదాం. ఆరు గ్యారంటీల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దాం.
- జనప్రియ గార్డెన్ లో జరిగిన కొండమల్లెపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**
పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం జనప్రియ గార్డెన్ లో జరిగిన కొండమల్లెపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నూతన సర్పంచులకు శుభాకాంక్షలు. గెలుపు కోసం కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఓడిన వాళ్ళు నిరాశ చెందొద్దు. భవిష్యత్తు ఉంటుంది.
గెలిచిన వాళ్ళు బాధ్యతతో పని చేయాలి మళ్లీ గెలవాలి అని ఆయన కోరారు. కారు గుర్తు లేకుంటేనే ఇన్ని గెలిచాం, రేపు కారు గుర్తుంటే ఎన్ని గెలుస్తం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తుకు వస్తరు, అందుకే రేవంత్ రెడ్డి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు అని ఆయన అన్నారు. ఆనాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయి ఆయన తెలిపారు. బీఆర్ఎస్ సర్పంచ్ విజయం చూసి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడు అని ఆయన అన్నారు. 90 శాతం గెలవాల్సిన అధికార పార్టీ 50% లోపే పరిమితమైంది అని ఆయన అన్నారు.
42 శాతం బీసీ రిజర్వేషన్ అని మోసం చేసిండు. రైతుబంధు అని మోసం. రైతులకు యూరియా ఇయ్యకుండా తిప్పలు, రుణమాఫీ సగం మందికి కూడా కాలే అని ఆయన తెలిపారు. సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టినవ్. దళిత బంధు బంద్ అయింది. కేసీఆర్ కిట్టు బంద్ అయింది అని ఆయన తెలిపారు. ఆడోళ్ళకి ఫ్రీ బస్ అని మొగవాళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నాడు రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డ్లు అన్నీ మూలకు పడ్డాయి అని ఆయన గుర్తు చేశారు. గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది అని ఆయన అన్నారు.
ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు కాబట్టే.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారు అని ఆయన తెలిపారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మళ్ళీ కేసీఆర్ గారే ముఖ్యమంత్రి అవుతారు అని ఆయన తెలిపారు.
గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండండి అని ఆయన తెలిపారు. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయి, అభివృద్ధి పథంలో మన గ్రామాలన్నీ ప్రయాణిస్తాయి అని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానించారు. మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, వడత్య రమేష్, కాదారి అంజయ్య, గాజుల ఆంజనేయులు, రమావత్ రమేష్, ఇస్లావత్ అభిషేక్ నాయక్, సర్పంచులు రమావత్ తులిసీరామ్, కావాటి వెంకటేష్, రమావత్ దిప్ల, రావుల వెంకటయ్య, నేనావత్ శంకర్, రమావత్ శ్రీను, విజయ్, వెంకటేశ్, సత్యం, రుప్లా, రమేష్, పరమేష్, హరికృష్ణ, నాని, తదితరులు పాల్గొన్నారు.



# ముద్దాయి అరెస్టు

ఫిర్యాదుదారు నక్క అంజనేయులు గౌడ్ 13.06.2025న తన ఇల్లు H.No.49339, RTC కాలనీ, బాగ్ హయత్‌నగర్ ను, 2001లో రిజిస్టర్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేశారు. 2022లో, ఆర్థిక అవసరం కారణంగా ₹1 కోటి లోన్ కోసం A4: కత్రోత్ భాస్కర్, S/o రామ్‌జీ ద్వారా నునావత్ యుగంధర్ ను సంప్రదించగా, A1 నునావత్ యుగంధర్(34), , వ్యాపారి, తండ్రి వీరన్న, లంబాడా, ప్రస్తుత నివాసం ఫ్లాట్ నెం.302, Dబ్లాక్, ఆసియన్ 5, మొబైల్ No.302, సన్ సిటీ, K32 గ్రామం బిసురాజుపల్లి తండా, ఖమ్మం జిల్లా, A2: మోనా సిద్ధు, D/o మొహిందర్ సింగ్, A3: కాత్రోత్ జగదీశ్వర్ రావు, A4: కత్రోత్ భాస్కర్, S/o రామ్జీ, A5: వేణు రెడ్డి లతో కలసి కుట్రపన్ని పిర్యాది దగ్గర నుండి అతని ఇంటిని A2: మోనా సిద్దు పేరుమీద రిజిస్టర్ చేయించి, పిర్యాదికి సుమారు ₹66-67 లక్షలు చెల్లించారు, తిరిగి ఆ డబ్బులు చెల్లించిన తర్వాత సెల్ డీడ్ రద్దు చేస్తానని భరోసా. ఆ తరువాత పిర్యాదికి తెలియకుండా మోసపూరితంగా అ ఇంటిని మరల A2: మోనా సిద్దు పేరు నుండి A3: కాత్రోత్ జగదీశ్వర్ రావు పేరున రిజిస్టర్ చేసి, యుగంధర్, మోనా సిద్దు, కత్రోత్ జగదీశ్వర రావు కలిసి రెండవ సెల్ డీడ్ తో ఆక్సిస్ బ్యాంకు నుండి ₹2.41 కోట్లు పొందారు. అ లోన్ డబ్బులని నేరస్తుడు హైడ్రోలిన్ బయోటెక్ ప్రై. లిమిటెడ్, పోచంపల్లిలో మోసపూరితంగా నిధులను పెట్టుబడి చేశాడని, కొన్ని లక్షల రూపాయలు A2: మోనా సిద్దు, D/o మొహిందర్ సింగ్, A3: కాత్రోత్ జగదీశ్వర్ రావు, A4: కత్రోత్ భాస్కర్, S/o రామ్‌జీ, A5: వేణు రెడ్డి లకు కూడా ఇచ్చినాడని ముద్దాయిని పట్టుకుని విచారించగా నేరము ఒప్పుకున్నాడని తెలిపినాడు. ఇదే విధంగా నేరస్తులు చాలా మందిని మోసం చేశారని పలు పోలీస్ స్టేషన్ లో A1 పై 6 కేసులు నమోదు అయినవని, కేసు దర్యాప్తులో ఉందని, తదుపరి దర్యాప్తు ఆధారంగా ఆర్థిక లావాదేవీలు, డాక్యుమెంట్స్, బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ ధృవీకరణ, నిధుల రికవరీ జరుగుతుందని అరెస్టు చేసిన ముద్దాయిని కోర్టు నందు రిమాండ్ కోసం పంపినది అని స్పష్టమైంది.

# మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ సుదంష్



**జయభేరి, మేడ్చల్ :**
మేడ్చల్ సర్కిల్ పదిరిలోని ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడానికి కృషి చేస్తానని మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ సుదంష్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని మేడ్చల్ సర్కిల్-60 కు నూతన డిప్యూటీ కమిషనర్ గా సుధంశ్ నియమితులయ్యారు. శనివారం డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందించడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాన్నం 1:00 గంట వరకు మేడ్చల్ సర్కిల్-60 జీహెచ్ఎంసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, వినతులను నేరుగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.

# విబిజి రామ్ జి బిల్లును రద్దు చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్



**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 27 :**
కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వి బి జి రామ్ జి సరైనది కాదని బిల్లును వెంటనే ఉపసహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షాద్ నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ అన్నారు. శనివారం ఆయన ప్రకటనలో విడుదల చేస్తూ మాట్లాడుతూ... దేశంలో సంపద సృష్టించే అసంఘటిత రంగ కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులకు నష్టం కలిగిస్తూ కార్పొరేట్ సంస్థలైన అంబానీ ఆదానీ లాంటి వారి కోసం వారి లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆయన విమర్శించారు. యూపీఏ వన్ ప్రభుత్వంతో కొట్లాడి కమ్యూనిస్టు పార్టీలు పేదల కోసం అమలు చేయించిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చట్టంలో మహాత్మా గాంధీ పేరును మార్చి ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే విధంగా దాని కనుమర్గ చేసే విధంగా గాంధీ పేరుని మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగార్ అజీవిక మిషన్ పేరుతో విబీజీ రామ్ జీ కొత్త బిల్లును తెచ్చిందని దాన్ని వెంబడే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ని కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యలపై నడిచే ఒక కేంద్రీకృత బడ్జెట్ పరిమితులతో కూడిన పథకంగా మారుస్తుందని అదేవిధంగా ప్రతిపక్ష రాష్ట్రాలకు వ్యతిరేకంగా నిధులను ఆయుధంగా ఉపయోగించుకునే అవకాశం ఉందని ఈ బిల్లు అత్యంత ప్రమాదకరమైందని కేంద్రం బడ్జెట్ పై పరిమితిని విధిస్తుందని అన్నారు. రాష్ట్రాలు 100శాతం నిధులు సమకూర్చాల్సి ఉంటుందని రాష్ట్రాలు ఇది ఉపాధి హామీ ఎక్కువగా అవసరమయ్యే పేద రాష్ట్రాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ను అదేవిధంగా రైతులకు వ్యతిరేక చట్టాలు ఇప్పుడు వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకమైనటువంటి విబి జి రాంజీ బిల్లును కేంద్రం తీసుకువచ్చిందని వీటిని వెంటనే ఉపసంహరించుకోకపోతే గ్రామస్థాయి వరకు పోరాటాన్ని తీసుకెళ్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# దేవరకొండ నియోజకవర్గాన్ని మరో కొండంగల్ గా తీర్చిదిద్దుతా..

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**
దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందురు రఘువీర్ రెడ్డి తో కలిసి పాల్గొని, నూతన సర్పంచులను, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. డిండి మండలం వావిల్ కోల్ సర్పంచుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పేర్వాల రజిత జంగి రెడ్డి నీ ఎమ్మెల్యే ఎంపీ ఘనంగా శాలువాలతో సన్మానం చేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల నూతన పాలకవర్గాలకు సూచించారు. నిత్యం గ్రామాల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ప్రజలు ఇచ్చిన గుర్తింపును నిలబెట్టుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి చేయడంతో పాటు పల్లెల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంతోషమే లక్ష్యంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, త్వరలో మిగిలిన హామీల్ని కూడా అమలు చేస్తామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన మూడోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్నినిలబెట్టుకుందని తెలిపారు. 180చోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు గెలుపొందగా, 50స్థానాల్లో బీజేపీ, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, నూతన సర్పంచులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఫ్తి జావిద్ హుస్సేన్ మృతి సమాజానికి తీరని లోటు



**జయభేరి, దేవరకొండ :**
దేవరకొండ పట్టణానికి చెందిన ముఫ్తి జావిద్ హుస్సేన్ మృతి సమాజానికి తీరని లోటని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఫ్తి జావిద్ హుస్సేన్ గారి సంస్కరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యాభై సంవత్సరాలుగా దేవరకొండలో ముఫ్తి జావిద్ హుస్సేన్ ఎనలేని సేవలు అందించాలని ఆయన గుర్తు చేశారు. అందరితో ఆపేయంగా ఉంటూ తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో తనదైన శైలిలో సేవలందించారని ఆయన కొనియాడారు. దేవరకొండ ప్రాంతం ముఖ్యంగా ముస్లిం సమాజం పెద్ద దిక్కును కోల్పోయిందని ఆయన అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు వాజిద్ పాషా, మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖాదర్ బాబా, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ జాఫర్, మహ్మద్ నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకు ఆదరణ పెరిగింది



**జయభేరి, కొండమల్లేపల్లి :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకు ఆదరణ పెరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం కొండమల్లెపల్లి గ్రామానికి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు ఎండగడుతున్నారు అని ఆయన ఆయన తెలిపారు.అనాడు అరవై ఏండ్లలో అంగుళం అభివృద్ధి కూడా చేయలేదు అని ఆయన తెలిపారు. ఇప్పుడు రెండేళ్లలో రూపాయి పనికూడా చేసిన పాపానపోలేదు అని ఆయన అన్నారు.కానీ కెసిఆర్ పదేండ్లలో చేసిన అభివృద్ధి కండ్లముందే కనబడుతుంది అని ఆయన అన్నారు.

కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే కాంగ్రెసోల్లు సక్కగా కొనసాగిస్తలేరు అని ఆయన అన్నారు.ఇంకా కొత్తగా ఏదో చేస్తామంటే నమ్ముతారా అని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రజల కడుపు నింపితే.. కాంగ్రెస్ జేబులు నింపుకునే పనిలో ఉంది అని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలు మోసమని తేలిందని కుట్రలు చేస్తున్నారు.ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు ఎంతో కాలం నిలబడవు అని ఆయన అన్నారు.

రేవంత్ మాయమాటలతో మోసం చేశాడని ప్రజలకు అర్థమైంది అని ఆయన తెలిపారు.కేసీఆర్ ను వదులుకున్నామననే పశ్చాత్తాపం అందరిలో మొదలైంది అని ఆయన తెలిపారు.మరో రెండేళ్లలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే దృష్టికి గ్రామ సమస్యలు

- వినతిపత్రం అందజేసిన ఆర్టిఐ ఎపి జనరల్ సెక్రటరీ అర్జిల్లి అప్పలరాజు

**జయభేరి, పరవాడ:**



పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి పరవాడ మండలం,ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయితీలో ఉన్న సమస్యలు, అభివృద్ధి, ప్రభుత్వ భూములను,భవనాలను, మత్స్య శుద్ధి కేంద్రాలను,గ్రామ పంచాయితీ కార్యాలయం,మంచి భావులు, బోరులను అక్రమదారుల నుండి సంరక్షించి రెవెన్యూ అధికారులతో బోర్డులను ఏర్పాటు చెయ్యాలని, ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలను మంజూరు చెయ్యాలని,గ్రామ కంతము ద్వారా పంచాయితీకి భూమిని కేటాయించాలని అలాగే పరవాడ ఫార్మా సిటీ, ఎన్ టిపిసి సింహాద్రి పరిశ్రమల నుండి వచ్చే పోల్యూషన్ ను అరికట్టి ఉపాధి కల్పించాలని, ఉద్యోగాలు ఇవ్వని 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారికి ఆర్ఆర్ ప్యాకేజీ కింద 10 లక్షల రూపాయలు పరవాడ ఫార్మా కంపెనీలు నుండి ఇప్పించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇతర ప్రాంతాల నుండి వచ్చి దొంగ ఓట్లు వెయ్యనియకుండా లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా ఎన్నికలు నిర్వహించి ,రిగ్గింగ్ ,దొంగ ఓట్లు వేయడానికి కారుకులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ అనకాపల్లి పార్లమెంటరీ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యుడు,ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, ఆంధ్రా మత్స్యకార జేఏసీ అనకాపల్లి జిల్లా అద్యక్షుడు అర్జిల్లి అప్పలరాజు ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. దానికి స్పందిస్తూ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబ సమస్యలన్నింటినీ తూచా తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా సహృదయానికి అర్జిల్లి అప్పలరాజు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# జనసేన నాయకుడు ఎం.డి అశ్రఫ్ జన్మదిన వేడుకలు

- జనసేన నాయకుడు అశ్రఫ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ పేపర్ శ్రీనన్న

**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 27 :**



జనసేన నాయకుడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.డి అష్రఫ్ జన్మదిన వేడుకలు షాద్ నగర్ లో పేపర్ శీనన్న యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ అభిమానిగా మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతూ ఎన్నో రక్తదాన శిబిరాల కార్యక్రమాలు, చేసి సేవా భావంతో ముందుకెళ్తున్న అశ్రఫ్ ను పేపర్ శ్రీనన్న అభినందించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెగా ఫ్యామిలీ హీరోల పుట్టినరోజు వేడుకలు జరిగినప్పుడు రాజు నాయక్, అష్రఫ్ ఇద్దరూ మెగా అభిమానులందరినీ కలుపుకొని ఆసుపత్రులలో రోగులకు పాలు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేయటం అదేవిధంగా తలసేమియా రోగులకు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడే గొప్ప కార్యక్రమాలు ఎన్నో చేస్తుంటారని షాద్ నగర్ పేపర్ శ్రీనన్న కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు రాజు నాయక్, పేపర్ శీనన్న యువసేన నాయకులు; ప్రవీణ్, మోహన్, రమేష్, పవన్ కళ్యాణ్, సాయి కుమార్, శ్రీకృష్ణ , జగన్, రవి,పాల్గొన్నారు.

# పరవాడ ఎంపీడీఓ కార్యాలయంలో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

**జయభేరి, పరవాడ:**




పరవాడ మండల ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం వాసవ్య మహిళా మండలి, విప్రో కేర్స్ మద్దతుతో మరియు రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ సహకారంతో పిల్లలపై లైంగిక దుర్వినియోగం నిరోధక చట్టం (పోక్సో చట్టం) పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంపీడీఓ రమేష్ నాయుడు సమన్వయం చేస్తూ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి గణపతి మరియు అడ్వకేట్ అనిల్ కుమార్ పోక్సో చట్టం చరిత్ర, ముఖ్య లక్షణాలు, అమలు సవాళ్లపై విశదీకరించారు. భారత ప్రభుత్వంతో 2012లో ఆమోదించబడిన ఈ చట్టం 18 సంవత్సరాల లోపు పిల్లలను లైంగిక వేధింపులు, దాడుల నుండి రక్షించేందుకు భారత ప్రభుత్వం తెచ్చిన చట్టం ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ ఆఫెన్సెస్ యాక్ట్ ముఖ్య ఉద్దేశ్యం అని బాలబాలికలపై లైంగిక కార్యకలాపాలు, దాడులను నివారించడం, వారికి రక్షణ కల్పించడం, నేరస్థులకు కఠిన శిక్షలు విధించడం పిల్లలకు అనుకూలమైన విధానాలు, తప్పనిసరి నివేదికలు, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు వంటి అంశాలను ఈ చట్టం కలిగి ఉందని అన్నారు అయితే, కేసుల ఆలస్యం, అవగాహన లోపం, కొంతమంది యువతుల మధ్య పరస్పర అంగీకార సంబంధాలపై కేసులు నమోదు కావడం వంటి సమస్యలు కూడా చర్చించబడ్డాయని పిల్లల రక్షణ కోసం సమాజం, పోలీసు, న్యాయవ్యవస్థలో మరింత అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం పిల్లల భద్రతకు, సమాజంలో చట్టపరమైన అవగాహన పెంపుకు ఒక ముఖ్యమైన అడుగుగా నిలిస్తుందని .ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సిడి లలిత కుమారి ,అంగన్వాడీ టీచర్లు,ఎఎన్ఎంలు,ఆశా వర్కర్లు, ఎంస్పాక్స్ , మండల ఎంఈవోస్ ఎం.ద్వాకరరావు,ఎమర్వో , డిప్యూటీ ఎండీపీవో ,తహశీల్దార్ బి.నాగరాజు,సంస్థ లక్ష్మి ఎచ్ఎం లు మరియు ఎస్ఎచ్ నాయకులు, కుషల్, ఎల్ ఎల్ ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్లో రాజీవ్ గాంధీ అండర్–19 టీ–20 క్రికెట్ టోర్నీ

**జయభేరి, హైదరాబాద్:**

క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అనుమతితో 19వ ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ అండర్-19 టీ-20 క్రికెట్ ఛాంపియన్షిప్ ను జనవరి 7 నుంచి 10 వరకు హైదరాబాద్లో నిర్వహించనున్నారు.ఈ విషయాన్ని టోర్నీ చీఫ్ ప్యాట్రన్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు మీడియాకు తెలిపారు.

ఫతే మైదాన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీ శ్రీ వి. హనుమంతరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలతో పాటు విదేశీ జట్లు కూడా ఈ పోటీల్లో పాల్గొననున్నాయి. పోటీలు ఎల్బీ స్టేడియం, విజయానంద్ గ్రౌండ్, అంబర్పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్స్ లలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఈ టోర్నీని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# సర్పంచ్ ఆధ్వర్యంలో గొర్లకు నట్టల మందుల కార్యక్రమం

**జయభేరి, డిండి :**

డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో వెటర్నరీ డాక్టర్ ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో గొర్లకు నట్టల మందులు వేసే కార్యక్రమంలో సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి లక్ష్మారెడ్డి శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటమి గెలుపుకు తొలిమెట్టుగా భావించాలి

- చల్లా ధర్మారెడ్డి



**జయభేరి, పరకాల, డిసెంబర్ 27:**

పంచాయతీ ఎన్నికల్లో పోటీపడి ఓటమి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థులు మనోధైర్యంతో ముందుకు సాగాలని, ఓటమి గెలుపుకు తొలిమెట్టుగా భావించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల మండలం పోచారం, వెల్లంపల్లి, పైడిపల్లి, కామారెడ్డిపల్లి గ్రామాలలో చల్లా పర్యటించారు.ఈ సందర్భంగా ఓటమించేందిన పార్టీ అభ్యర్థులను కలిసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రావాడ వైకాపా కార్యకర్తను పరామర్శించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం రావాడ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త కోర్నీ ఓన్లీ రవి యాదవ్కు నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదపుశాస్తు కాలికి తీవ్ర గాయాలతో ఆపరేషన్ చేయించుకొని గాజువాక ఆర్ కె హాస్పిటల్లో చికిత్స పొందుతుండడంతో పరవాడ మండల సీనియర్ నాయకులతో కలిసి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ పరామర్శించారు.ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ వైయస్సార్ సీపీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పార్టీ కార్యకర్తలకు ఎంటువంటి కష్టం వచ్చిన తన సహాయ,సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్తో పాటు మండల నాయుకులు రాష్ట్ర వైయస్సార్ సీపీ కార్యదర్శి పైల శ్రీనివాసరావు,జడ్పీటీసీ పయిల సన్యాసిరాజు,వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించాలి

**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 27 :**

గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించాలని సర్పంచ్ దొనికేన రేణుక వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం తిరుమల పురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్ల మేకల కాపలాదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చాడ కరుణాకర్ రెడ్డి, పురుమాని స్వప్న సంపత్, నరేశ్ యాదవ్ ,నల్ల సుగుణ పోచయ్య, పిడుగు కరుణాకర్, గొల్ల కాపర్ల సంఘం అధ్యక్షుడు దొనికేన నాగేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణ రెడ్డి, సముద్రాల వెంకటేష్, జలుతారు లక్ష్మణ్, పశు వైద్య సిబ్బంది రాఘవేంద్ర శంషాద్దీన్,,బాలేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 27 :**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు సుంకరి శెట్టయ్య మరణించడంతో ఆయన పార్థవదేహానికి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద బిక్షమయ్య గౌడ్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుంకరి శెట్టయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు. సెట్టయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ దిక్కు నాయక్, సర్పంచ్ సీతరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ సీనియర్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 27:**

తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ కు చెందిన నలుగురు అమ్మాయిలు రాష్ట్రస్థాయి కబడి సీనియర్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు. ఎన్నికైన అమ్మాయిలు దాసారం రాధిక ,ఆకుల సాత్విక, గౌరబోయిన ప్రవల్లిక, గొడుగు భాష్వినీలు ఎంపికైనట్టు తెలిపారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో అంబేద్కర్ స్టేడియంలో జరిగే 72వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# సీఎం సహాయ నిధి పేద కుటుంబాలకు ఒక వరం ఎమ్మెల్యే



**జయభేరి, పరవాడ:**

కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వర్తించని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు అన్నారు. ఈ మేరకు శనివారం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇందులో భాగంగా పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామానికి చెందిన బలిరెడ్డి ఉమాకి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 23932/ చెక్కును ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అందించారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిధి చెక్క మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పంచకర్లకు జనసేన నాయకులు కరణం నర్సింగరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాలిబోయిన దేముడు, ఉరివిటి వెంకట రమణ,బలిరెడ్డి సతీష్, బలిరెడ్డి శ్రీనివాస్, దుప్పాడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ ముందు శివాజి

**జయభేరి, హైదరాబాద్:**

నటుడు శివాజీ హైదరాబాద్ బుద్ధభవన్లో మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. హీరోయిన్స్ను ఉద్దేశించి శివాజీ చేసిన అభ్యంతర వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్ వివరణ ఇవ్వాలని శివాజీకి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో విచారణకు హాజరైన శివాజీ.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. శివాజీ స్టేట్ మెంట్ను మహిళా కమిషన్ రికార్డ్ చేసుకుంది. ఇప్పటికే ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా శివాజీ క్షమాపణలు చెప్పారు.



# కైతలపూర్ గ్రౌండ్‌లోనే దీ రాజా సాబ్ ఈవెంట్ ఎందుకు?

ప్రభాస్ నటించిన ది రాజా సాబ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్రారంభమైంది. హైదరాబాద్ నగరంలోని కూకట్ పల్లి సమీపంలోని కైతలపూర్ గ్రౌండ్ లో ఈ గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. కాగా ముందుగా ఈ ఈవెంట్ ను రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహిస్తారని ప్రచారం జరిగింది. కొన్ని రోజుల క్రితం అక్కడ జరిగిన మహేష్ వారణాసి ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. దీంతో ప్రభాస్ మూవీ ఈవెంట్ ను కూడా అక్కడే ప్లాన్ చేశారని రూమర్స్ వినిపించాయి. రామోజీ ఫిల్మ్ సిటీ కాకపోయినా కనీసం పెద్ద గ్రౌండ్ లోనే ఈ మూవీ ఈవెంట్ నిర్వహించాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ ఇప్పుడు అనూహ్యంగా వేదిక మారింది. చివరికి కైతలపూర్ గ్రౌండ్ లో ది రాజాసాబ్ ఈవెంట్ ను నిర్వహిస్తున్నారు. అంతేకాదు ఈ కార్యక్రమానికి కేవలం ఎనిమిది వేల మంది అభిమానులకు మాత్రమే అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇలా అనూహ్యంగా ది రాజా సాబ్ ఈవెంట్ ను మార్చడానికి చాలా కారణాలున్నాయని చిత్ర బృందం చెబుతోంది.
‘ ప్రభాస్ సినిమా ప్రీ రిలీజ్ పెద్ద గ్రౌండ్ లోనే నిర్వహించాలని ప్లాన్ చేశాం. కానీ త్వరలోనే న్యూ ఇయర్ రాబోతుంది. ఇప్పుడు పెద్ద గ్రౌండ్ లో ఈవెంట్ ను నిర్వహిస్తే భారీ స్థాయిలో బందోబస్తు అవసరమవుతుంది. అందుకే అభిమానుల భద్రతను దృష్టిలో ఉంచుకునే కైతలపూర్ గ్రౌండ్ ను ఎంపిక చేశాం’ అని చిత్ర బృందం పేర్కొంది. కాగా ప్రభాస్ ది రాజా సాబ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అట్టహాసంగా ఏర్పాట్లు జరిగాయి. ప్రభాస్ అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ముఖ్యంగా చాలా రోజుల తర్వాత ప్రభాస్ మీడియా ముందుకు రానున్నారు. ఈ క్రమంలో ప్రభాస్ స్పీచ్ వినేందుకు అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు

# విశ్వనాథన్ అండ్ సన్స్?



తమిళ డబ్బింగ్ చిత్రాల ద్వారా తెలుగులో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు అగ్ర హీరో సూర్య. ఆయన ప్రస్తుతం తెలుగు స్ట్రెయిట్ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి ‘విశ్వనాథన్ అండ్ సన్స్’ అనే టైటిల్‌ను ఖరారు చేయబోతున్నారని తెలిసింది. ఇప్పటికే ఈ టైటిల్‌ను రిజిస్టర్ చేయించారని, త్వరలో అధికారిక ప్రకటన ఉంటుందని సమాచారం. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. ఈ చిత్రంలో హీరో సూర్య తన వయసుకు తగిన పాత్రలోనే కనిపిస్తారట. 40ప్లస్ వయసు వున్న వ్యక్తి 20 ప్లస్ అమ్మాయితో సాగించే ప్రేయాయణం, వారి మధ్య నడిచే భావోద్వేగభరిత ప్రయాణం నేపథ్యంలో ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారట. ఈ తాజా సమాచారంతో సినిమా కాన్సెప్ట్ ఏమిటన్నది అందరిలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ చిత్రంలో మమితాబైజు కథానాయికగా నటిస్తున్నది.



# ప్రభాస్ ఇచ్చిన చీరతో ఈవెంట్ కి వచ్చాను..

అభిమానులు గట్టిగా “ప్రభాస్.. ప్రభాస్” అంటూ నినాదాలు చేయడంతో ఆ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక మరో హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ, ప్రభాస్‌తో సినిమా చేయటం తన అదృష్టమని తెలిపారు. ప్రభాస్‌తో ఉంటే ప్రతి రోజూ పండగే” అంటూ డార్లింగ్‌పై తన అభిమానాన్ని వ్యక్తం చేశారు నిధి . మూడో హీరోయిన్ మాళవిక మోహనన్ కూడా ప్రభాస్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టం అని చెప్పారు. హీరోయిన్ల ఎమోషనల్ కామెంట్స్‌తో అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. జనవరి 9న విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.



# 1 1 మందితో డేటింగ్.. పెళ్లి కాకుండానే ఇద్దరు పిల్లల తల్లి..

బాలీవుడ్ బ్యూటీ సుష్మితా సేన్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. హిందీలో అనేక హిట్ చిత్రాల్లో నటించి తనదైన ముద్ర వేసింది. సుష్మిత తెలుగు చిత్రం రక్షకుడులో నాగార్జున సరసన నటించి దక్షిణాది సినీ ప్రేమికుల హృదయాలను గెలుచుకుంది. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడు ఆమె పేరు నిత్యం వార్తలలో నిలిచేది. అప్పట్లో ఆమె స్టార్ హీరోలతో ప్రేమాయణం కొనసాగించిందని ప్రచారం నడిచింది. సుష్మిత లలిత్ మోడీ, సంజయ్ నారంగ్, రణదీప్ హుడా, ఇంతియాజ్ ఖత్రి, వసీం అక్రమ్ మరియు ముదస్సర్ అజీజ్ సహా 11 మందితో ప్రేమలో పడిందని అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఆమె ఇటీవల రోహ్మాన్ షాల్ తో కలిసి కనిపించింది. ‘మిస్ యూనివర్స్’ టైటిల్ గెలుచుకున్న నటి సుస్మితా సేన్, ‘తాలి’ , ‘ఆర్య 3’ వెబ్ సిరీస్‌లతో మరోసారి నటిగా ప్రశంసలు అందుకుంది. సుష్మిత ఇప్పటివరకు వివాహం చేసుకోలేదు. కానీ ఆమె ఇద్దరు పిల్లలకు తల్లి. 24 సంవత్సరాల వయసులో, సుష్మితా సేన్ ఒక చిన్న అమ్మాయిని దత్తత తీసుకుంది. రీనా అనే 6 నెలల పాపను దత్తత తీసుకుంది. 2001లో, సుష్మితా సేన్ అక్షయ్ కుమార్, కరీనా కపూర్ నటించిన ‘అజ్నాబి’ , ‘ఐత్రాజ్’ (2004) చిత్రాలకు సంతకం చేసింది. కానీ సుష్మితా సేన్ తన కుమార్తె అనారోగ్యం కారణంగా సినిమాలను విడిచిపెట్టింది. రిని తర్వాత సుస్మితా సేన్ మరో అమ్మాయిని దత్తత తీసుకుంది. 48 ఏళ్ల సుస్మితా సేన్ పెళ్లి చేసుకోకుండానే దత్తత ద్వారా ఇద్దరు పిల్లలకు తల్లి అయ్యింది.

# డైరెక్టర్ మారుతి రైటింగ్‌కి అభిమానిని అయిపోయా



‘ఇది నాన్నమ్మ మనవడి కథ. నా నానమ్మగా జరీనా వహాబ్ అద్భుతంగా నటించారు. ఇక సంజయ్‌దత్ గురించి చెప్పేదేముంది.. క్లోజ్ పెడితే తినేస్తారు. ఈ సినిమాకు పనిచేసిన అందరూ ప్రతిభావంతులే. నిర్మాత విశ్వప్రసాద్ ఈ సినిమాకు రియల్ హీరో. మూడేళ్ల క్రితం ఈ సినిమా అనుకున్నప్పుడు బడ్జెట్ వేరు. తర్వాత మారిన బడ్జెట్ వేరు. ఏ విషయంలోనూ ఆయన రాజీ పడలేదు. అంతా సీరియస్ సినిమాలే చేస్తున్నాను.. కొత్తగా వెళ్తే బావుంటుందని మారుతీని అడిగాను. అలా ‘ది రాజాసాబ్’ కథ రెడీ అయ్యింది. నేనైతే మారుతి రైటింగ్‌కి అభిమానిని అయిపోయా. అసలు క్లైమాక్స్ అయితే.. పెన్‌తో రాశాడా? మిషిన్ గన్‌తో రాశాడా? అనిపించింది. అంతబాగా రాశాడు. ఏదేమైనా చాలా ఏళ్ల తర్వాత ఎంటర్‌టైన్మెంట్ సినిమాతో వస్తున్నా. సంక్రాంతికి వస్తున్న సినిమాలన్నీ బాగా ఆడాలి. వాటిలో మా రాజాసాబ్ కూడా ఉండాలి అని అగ్ర హీరో ప్రభాస్ ఆకాంక్షించారు. ఆయన హీరోగా రూపొందిన పానిండియా హారర్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్ ‘ది రాజాసాబ్’. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్ కథానాయికలు. మారుతి దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రభాస్ మాట్లాడారు. ‘ఇది సాదాసీదా సినిమా కాదు. దీని వెనుక చాలా కష్టం ఉంది. అది రేపు థియేటర్లకి వచ్చిన వాళ్లకు తెలుస్తుంది. ‘ఆదిపురుష్’ టైమ్‌లో నాకు ముంబాయ్ రమ్మని ఫోన్ వచ్చింది. అప్పుడు ప్రభాస్ రాముడి గెటప్‌లో ఉన్నారు. ఆయన్ను కలవడానికి ఈ మారుతి వెళ్లాడు. అలా ‘ది రాజాసాబ్’ జర్నీ మొదలైంది. ఒక లైఫ్ పెట్టేసి, మీడియం రేంజ్ హీరోని పానిండియాకు పరిచయం చేసి, ప్రపంచం ముందు ప్రభాస్ అనే పెద్ద కటౌట్‌ని నిలబెట్టిన రాజమౌళికి ఈ సందర్భంగా థాంక్స్ చెబుతున్నా. సుకుమార్, సందీప్‌రెడ్డి వంగా, బన్నీ, తారక్, చరణ్ ఇంతమంది పానిండియా స్టార్లు ఇక్కడ తయారయ్యారంటే కారణం ఆయనే. ఈ సినిమా విషయంలో నా వెనకున్న శక్తి ప్రభాస్. ఈ సినిమా కోసం ఆయన లైఫ్ పెట్టేశారు. మూడేళ్లు కష్టపడి ఇక్కడ దాకా తీసుకొచ్చాం. ఇది ఆల్ లాంగ్వేజ్‌లో అదిరిపోతుంది. వేదిక మీద ఉండి చెబుతున్నా. ఈ సినిమాతో మిమ్మల్ని మెప్పించకపోతే నన్ను ఇంటికొచ్చి నిలదీయండి.’ అని డైరెక్టర్ మారుతి ఉద్వేగంగా అన్నారు. ఇంకా నిర్మాత టీజీ విశ్వప్రసాద్, తమన్, ఎస్‌కేఎన్, కథానాయికలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్‌ల తోపాటు నార్త్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ తడానీ, నటులు రోహిత్, సప్తగిరి, మ హేశ్, వీటీవీ గణేశ్, గేయ రచయిత కాసర్ల శ్యామ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**